మహారాష్ట్రలో మరో దారుణం.. చెరకు తోటలో 10 ఏళ్ల బాలిక మృతదేహం 2లో

తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT
ఎడిటర్: బక్క రవీందర్
శుక్రవారం 23, ఆగస్టు 2024

సమస్య ఏదైనా
దాని వెనుక ఎవరున్నా...
నిజాన్ని నిర్భయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707



# చేసేవి అప్పులు.. చెప్పేది గొప్పలు

## -ప్రధాని మోదీపై విరుచుకుపడ్డ రేవంత్

**హైదరాబాద్:** ఏ ప్రధాని చేయనన్ని అప్పులు చేసి దేశాన్ని దివాళ తీయించిన మోదీ గొప్పలు చెప్పుకుంటున్నారని మండి పడ్డారు టిపిసిసి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మోడీ ప్రధాని అయ్యే నాటికి దేశం అప్పు రూ.55 లక్షల కోట్లని.. నేడు అదే అప్పును రూ.1.55 లక్షల కోట్లకు చేర్చి దేశాన్ని అప్పులపాలు చేశారని ధ్వజమెత్తారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ చెరబట్టారని మండి పడ్డారు. దేశ సంపద అంతా వారి గుప్పిట్లో చిక్కుకుపోయిందంటూ ఆరోపించారు.

కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. దీనిలో భాగంగా హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో రేవంత్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ సంపదను కార్పొరేట్లు ఎలా దోచుకుంటున్నారో హిండెన్‌బర్గ్ సంస్థ సహసోపేతంగా బయట పెట్టిందని పేర్కొన్నారు. అదే అంశంపై ఇప్పటికే పార్లమెంట్‌లో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని గుర్తు చేశారు. అదానీ, అంబానీతో సహా మోడీ తన పరివారాన్ని కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా జేపీసీ వేయాలంటూ పార్లమెంట్‌లో డిమాండ్ చేస్తే మోడీ తప్పించుకు తిరిగారని.. ప్లాన్ ప్రకారం నాలుగు రోజులు ముందుగానే పార్లమెంట్‌ను వాయిదా వేశారని మండిపడ్డారు. దేశ సంపదను అప్పనంగా దోచుకున్న వారిని పక్కాగా జైలుకు పంపే వరకు పోరాడతమని అన్నారు.

ఆనాడు మహా నాయకురాలు ఇందిరా గాంధీ బ్యాంకులను సామాన్యులకు అందుబాటులోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. నిరుపేదలకు భూములను పంచిన ఘటన కేవలం ఇందిరకే దక్కిందని అన్నారు. దేశంలో ఐటీ రంగానికి పునాది వేసిందే రాజీవ్ గాంధీయేనని గుర్తు చేశారు. పీవీ నరసింహా రావు లాంటి మహా నాయకులు అత్యుత్తమ సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. దేశానికి బీజేపీ ముప్పుగా పరిణమించిందని, ప్రజల సంపద ఎలా దోపిడీకి గురైందో అందరికీ తెలియాలని అన్నారు.ప్రధాని మోడీపై కొట్లాడతామన్న సన్నాసులు ఏమయ్యారని బీఆర్ఎస్‌ను ఉద్దేశించి ఆయన ఫైర్ అయ్యారు. హిండెన్‌బర్గ్ అంశంలో బీఆర్ఎస్ విధానం ఏంటో చెప్పాలన్నారు. బీజేపీని సంతోష పెట్టేందుకే శంషాబాద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు రాజీవ్ పేరు తొలగిస్తామంటున్నారని ధ్వజమెత్తారు. ఒకవేళ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టకుంటే వీపు చింతపండు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఉద్యోగం ఊడిన తరువాత వీళ్లకు తెలంగాణ తల్లిపై ప్రేమ పుట్టుకొచ్చిందని కామెంట్ చేశారు. ఇక హిండెన్‌డబర్గ్ అంశంపై పార్లమెంట్‌లో జేపీసీ వేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీకి వ్యతిరేకంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ అధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకొని కొందరికి మాత్రమే లబ్ధి చేకూరేలా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యవహరిస్తున్నారని, ముఖ్యంగా అదానీకి లబ్ధి చేకూరుస్తున్నారని, దీనిని నిరసిస్తూ దేశంలోని అన్ని ఈడీ కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం నాడు ఆందళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారన్నారు. భారత్‌కు రూ.183 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, ఇందులో 16 మంది ప్రధానులు




చేసిన అప్పుల కంటే ప్రస్తుత ప్రధాని మోదీ రెండింతలు అప్పుచేశారని విమర్శించారు. తన పరివారాన్ని కాపాడుకోవడానికే ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని మోదీ, అమిత్ షా, అదానీ, అంబానీ చెరబట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ మెగా కుంభకోణంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సెబీ చైర్ పర్సన్ అక్రమాల పైనా జేపీసీ వేయాలన్నారు. ఇప్పుడు తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఉందన్నారు. కాగా, ఈ ఆందోళనలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి సత్యం విజయం సాధిస్తుందని ప్లకార్డును ప్రదర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ధర్నా అనంతరం అదానీ ఆస్తుల వ్యవహారంపై ఈడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అదానీ కుంభకోణంపై విచారణ జరపాలని వినతిపత్రం ఇచ్చారు.నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వివేక్ వెంకట స్వామి, జయవీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తక్షణం విధుల్లో చేరండి

- వైద్యులకు సుప్రీం కోర్టు ఆదేశం
- వైద్యులు పని చేయకపోతే ప్రజా ఆరోగ్యకేనికే నష్టం
- చికిత్స అందక పేదలు పాడుతున్న పాట్లు చూడండి
- సమస్యలను శాంతియుతం పరిష్కిస్తాం
- అందరికి న్యాయం చేస్తాం



2లో

# బద్లాపూర్ ఘటన దిగ్భ్రాంతికరం: బాంబే హైకోర్టు

- బాలికల భద్రతపై రాజీ ప్రసక్తి లేదు
- ప్రజలు రోడ్లపైకి వస్తేనే స్పందిస్తారా..
- స్కూల్లోనే రక్షణ కరువైతే ఇక బాలికలకు దిక్కేది..
- పోలీసులు, స్కూలు యాజమాన్యం తీరుపై బాంబే హైకోర్టు ఆగ్రహం




**ముంబై:** బద్లాపూర్‌లోని ఒక పాఠశాలలో ఇద్దరు మైనర్ బాలికలపై జరిగిన లైంగిక దాడిని అత్యంత దిగ్భ్రాంతికర ఘటనగా బాంబే హైకోర్టు అభివర్ణించింది. బాలికల రక్షణ, భద్రత విషయంలో ఎ విధమైన రాజీ ప్రసక్తి లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ దారుణం గురించి తెలిసినప్పటికీ పోలీసులకు సమాచారం అందచేయని స్కూలు అధికారులపై చర్యలు తీసుకోవాలని జస్టిస్ రేవతీ మోహితే, జస్టిస్ పృథ్వీరాజ్ చవాన్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో జాప్యం చేసినందుకు

మిగతా 2లో

# రేవంత్ ..కదిలిరా.. గ్రామాల్లో తేల్చుకుందాం

- రుణ మాఫీపై రేవంత్ కు కెటిఆర్ సవాల్
- రుణమాఫీ ఎగ్గొట్టేందుకు మీ డ్రామాలు..
- అందరికీ రుణమాఫీ కాకుంటే తొండల్ని వదులుతాం
- మోసం చేశారంటూ దేవుళ్లు కూడా వాపోతున్నారు
- రైతుల కొడుతున్న చావు డప్పులు వినబడుతున్నాయా
- రైతు సమస్యలపై మా పోరుకి ఇది ఆరంభం
- చేవేళ్ల బిఆర్ఎస్ రైతు రుణభేరిలో కెటిఆర్



2

# కశ్మీరు ప్రజలతో నాది రక్త బంధం: రాహుల్ గాంధీ




శ్రీనగర్: జమ్మూ కశ్మీరు ప్రజలతో తనకు రక్త బంధం ఉందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని సాధించడమే తనకు, తన పార్టీకి ప్రాధాన్యతాంశమని ఆయన తెలిపారు. గురువారం నాడిక్కడ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ ప్రసంగిస్తూ జమ్మూ కశ్మీరు, లడఖ్ ప్రజలకు వారి ప్రజాస్వామిక హక్కులను తిరిగి సాధించడమే కాంగ్రెస్ లక్షమని అన్నారు. జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరించాలని ఇండియా కూటమి ఎప్పటి నుంచో డిమాండు చేస్తోందని ఆయన చెప్పారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇది జరుగుతుందని తాము ఆశించామని, అయితే ఎన్నికల ప్రకటన వెలువడింది కాబట్టి ఇది తొలి అడుగుగా భావిస్తున్నామని ఆయన అన్నారు. 2014 తర్వాత మొదటి సారి అసెంబ్లీ ఎన్నికలు జరుపుకుంటున్న జమ్మూ కశ్మీరు ప్రజలు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా విద్వేషపూరిత మార్కెట్‌లో ప్రేమ దుకాణాలను తెలరవాలంటూ తన భారత్ జోడో న్యాయ యాత్ర నినాదాన్ని ఆయన గుర్తు చేశారు.జమ్మూ కశ్మీరు ప్రజలను తాను ప్రేమిస్తున్నానని, తనకు వారితో చాలా పాత సంబంధాలు, ఒక విధంగా రక్త బంధం ఉందని రాహుల్ వ్యాఖ్యానించారు.భారత్‌లో స్వాతంత్ర్యం తర్వాత చాలా కేంద్ర పాలిత ప్రాంతాలు(యుటిలు) రాష్ట్రాలుగా మారాయని, కాని ఒక రాష్ట్రం యుటిగా మారడం భారతదేశ చరిత్రలో ఇదే మొదటిసారని ఆయన అన్నారు. జమ్మూ కశ్మీరు ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం తమకు ముఖ్యమని, తాను దేశమంతటా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తానని, కాని జమ్మూ కశ్మీరు ప్రజలలో ఏర్పడిన వేదనను తొలగించడమే తన లక్షమని ఆయన అన్నారు. తాను చేస్తున్నది

మిగతా 2లో

# మాట తప్పిందెవరు..రాజీనామా చేయాల్సిందెవరు?

- రుణమాఫీ పూర్తి కాలేదు
- మాట తప్పిన సీఎం రేవంత్
- ఇప్పుడు ఎవరు రాజీనామా చేయాలి
- మంత్రులంతా తలో మాట చెబుతున్నారు
- ఇంకా 54 శాతం రుణమాఫీ కావాలి



2

# ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత... ఎయిమ్స్‌కు తరలింపు



2లో

# రేవంత్ ..కదిలిరా.. గ్రామాల్లో తేల్చుకుందాం

హైదరాబాద్: రైతు రుణమాఫీ నుంచి సర్కార్ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ చేవెళ్లలో నిర్వహించిన ఈ ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డికి మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని ఆహ్వానించారు. రుణమాఫీ జరిగిందో లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

%బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అంతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్కోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని చెప్పుకొచ్చారు.డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పారని , రైతుల రుణమాఫీ కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని రేవంత్ కు కెటిఆర్ గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుళ్ల మీద ఒట్టు పెట్టారని..చివరకు రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు.'దేవుళ్ళు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని.' అని తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బడ్జెట్‌లో చూస్తే రూ. 26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు.

రైతు రుణమాఫీ కాలేదని రైతులందరూ ఇవాళ రేవంత్ రెడ్డి చావు డబ్బు కొడుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. కొండారెడ్డిపల్లి రైతుల దగ్గరకు పోదామని తాను సవాల్ చేస్తే.. తన సవాల్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వీకరించలేదు ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ జరిగిందని రైతులు చెబితే తాను వెంటనే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు. రూ. 7,500 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బ్యాంకర్లతో అంటున్నారని.. ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిగా చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. రైతుబంధు కోత పెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ సిద్ధంగా ఉందన్నారుద.ఇదే సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అసెంబ్లీలో జరిగిన అవమానంపైనా కేటీఆర్ మాట్లాడారు. 'అసెంబ్లీలో సబితక్క పాపం ఒక్క మాట అనలేదు. ఇంట్లో దోమలు కుడుతున్నాయి.. ఇంటి బయలకు పోతే కుక్కలు కరుస్తున్నాయి అని అసెంబ్లీలో సబితక్క మాట్లాడింది. అక్కలను నమ్ముకుంటే నీ బ్రతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందని సబితమ్మను టార్గెట్ చేశారు రేవంత్. నిండు శాసనసభలో సబితక్కను అవమానించారు.' అని సీఎం రేవంత్ రెడ్డి తీరును తూర్పారబట్టారు. అదానీ వ్యవహారంలో కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే ద్వంద్వ నీతి కూడా ఆత్మహత్య చేసుకుంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓ వైపు ఢిల్లీ కాంగ్రెస్ ఏమో అదానీ సంస్థలు మోదీ జేబు సంస్థలంటూ ఆరోపణలు చేస్తుంటే.. మరోవైపు తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి మాత్రం అదానీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. ఇవ్వాళ అదే రేవంత్ రెడ్డి సహా మంత్రులు అదానీ సంస్థకు వ్యతిరేకంగా ఆందోళన చేయనున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు ఏమైనా స్ప్లిట్ పర్సనాలిటీ వ్యాధితో బాధపడుతున్నారా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని రెడ్ కార్పెట్ వేసి మరీ అదానీని ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి.. నేడు నిరసన తెలపనుండటం ఈ ఏడాదిలోనే అతి పెద్ద జోక్ అని కేటీఆర్ అన్నారు. అదానీ సంస్థలకు ప్రోత్సహకాలు ఇచ్చి ఇప్పుడు అదే అదానీ మోసగాడని ఆరోపిస్తున్నారంటే కాంగ్రెస్‌ను ఏమనాలని ప్రశ్నించారు. ఇలాంటి డ్రామాలతో దేశాన్ని మోసం చేయగలమని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారా? అని ప్రశ్నించారు. గల్లీలో దోస్తీ.. ఢిల్లీలో కుస్తీ. ఇదీ కాంగ్రెస్ నీతి. దీనిపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పగలరా అంటూ నిలదీశారు.సెబీ చైర్‌పర్సన్ మాధబి పురి బచ్-అదానీ సంస్థలు కుమ్మక్కైనట్లు హిండెన్ బర్గ్ అనే అమెరికా సంస్థ ఆరోపణలు చేసింది. దీని ఆధారంగా ఈ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)తో విచారణ చేయాలని కాంగ్రెస్ గురువారం దేశ వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిచ్చింది. దీనిపై ట్విట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు.

# తక్షణం విధుల్లో చేరండి

న్యూఢిల్లీ:కోల్ కోత వైద్యురాలు హత్యాచారం కేసులో న్యాయం చేయాలని కోరుతూ ఆందోళన చేస్తున్న వైద్యులు విధులకు హాజరుకావాలని సూచన చేసింది సుప్రీంకోర్టు. మీ ఆందోళన కారణంగా పేదలు నష్టపోకూడదని, వెంటనే విదుల్లోకి రావాలని ఆదేశించింది. మీపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూస్తామని సీజేఐ ధర్మాసనం నేడు స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతా డాక్టర్ హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. విచారణ జరువుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనానికి స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది సీబీఐ. సీల్ కవర్‌లో రిపోర్ట్‌ను అందజేసింది. కేసు దర్యాప్తు పురోగతిని నివేదికలో ప్రస్తావించింది.ఇదిలావుండగా ఆందోళన చేస్తున్న డాక్టర్లు విధులకు హాజరుకావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. డ్యూటీ చేస్తూనే ఆందోళన చేస్తున్నామని వైద్య సంఘాలు తెలిపాయి. విధులకు హాజరైనప్పటికీ క్యాజువల్ లీవ్ కట్ చేసి వేధిస్తున్నారని వెల్లడించాయి.

దీనిపై స్పందించిన ధర్మాసనం తొలుత విధులకు హాజరుకావాలని సూచించింది. వైద్యులు పని చేయకపోతే ప్రజా ఆరోగ్య వ్యవస్థ ఎలా నడుస్తుందని సూటిగా ప్రశ్నించింది. ఆసుపత్రుల్లో వసతులు ఏ విధంగా ఉంటాయో తాము అర్థం చేసుకోగలమన్నారు సీజేఐ. గతంలో ఓసారి మిత్రుడ్ని చూడ్డానికి వెళ్లి ఓ రాత్రి అక్కడే పడుకున్నానని, అక్కడి పరిస్థితులను కళ్లతో చూడాల్సి వచ్చిందన్నారు.

నేషనల్ టాస్క్‌ఫోర్స్‌లో రెసిడెంట్ డాక్టర్లను చేర్చాలని ఆయా సంఘాలు కోరాయని అంటూ రెసిడెంట్ డాక్టర్ల సమస్యలను నేషనల్ టాస్క్‌ఫోర్స్ వింటుందని సీజేఐ భరోసా ఇచ్చారు. కమిటీలో భాగస్వాములుగా ఉండడానికి, కమిటీ ఎదుట వాదన చెప్పడానికి తేడా ఉంటుందన్నది డాక్టర్ల తరపు న్యాయవాదుల వెల్లడించారు. ఒక్కోసారి వైద్యుల డ్యూటీ 48 గంటల పాటు ఉంటుందన్నారు.ఈ స్థితిలో వైద్యుడి మానసిక, శారీరక స్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు.

# బద్లాపూర్ ఘటన దిగ్భ్రాంతికరం: బాంబే హైకోర్టు ఆగ్రహం

పోలీసులపై కూడా ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.థాణె జిల్లా బద్లాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలోగల వాష్‌రూమ్‌లో ఇద్దరు నాలుగేళ్ల చిన్నారులపై అక్కడి పురుష అటెండెంట్ ఆగస్టు 12, 13 తేదీలలో లైంగిక దాడి జజరిపిన ఘటనను సుమోటోగా విచారణకు హైకోర్టు స్వీకరించింది. కోర్టుకు సమర్పించిన పత్రాల ప్రకారం ఈ ఘటనపై ఆగస్టు 16న ఎఫ్ఐఆర్ నమోదు కాగా నిందితుడిని ఆగస్టు 17న పోలీసులు అరెస్టు చేశారు. ప్రజలు ఆగ్రహంతో రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపేవరకు పోలీసు యంత్రాంగం కదలలేదని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి సంఘటనలపై ప్రజలు నిరసనలు తెలిపేవరకు పోలీసులు స్పందించరా అని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసును బద్లాపూర్ పోలీసుల సక్రమంగా దర్యాప్తు చేయకపోవడం తమను విస్మయానికి గురిచేసినట్లు న్యాయమూర్తులు పేర్కొన్నారు.మూడు, నాలుగేళ్ల బాలికలపై లైంగిక దాడి జరగడం వంటి ఘోరమైన నేరం జరిగితే పోలీసులు ఇంత తేలికగా ఎలా తీసుకుటారు అని వారు నిలదీశారు. పాఠశాలలు కూడా సురక్షితం కాకపోతే ఇక బాలికలు ఏం చేయగలరు..మూడు, నాలుగేళ్ల చిన్నారులు ఏం చేయగలరు..ఇది అత్యంత దిగ్భ్రాంతిని కలిగిస్తోంది అంటూ న్యాయమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత బాలికలకు న్యాయం జరగడంపైనే తమ ఆసక్తని, పోలీసులు కూడా ఇదే కోరుకోవాలని ధర్మాసనం పేర్కొంది. బాధిత బాలికలు, వారి తల్లిదండ్రులకు పోలీసులు అండగా ఉండాలని ధర్మాసనం ఆదేశించింది. బాధిత బాలికలను మరింత వేధించవద్దని కూడా కోర్టు తెలిపింది. ఈ కేసులో ఇద్దరు బాలికలు ఫిర్యాదు చేయగలిగారని, ఎవరూ పట్టించుకోని ఇటువంటి సంఘటనలు ఎన్నో ఉండవచ్చని కోర్టు అభిప్రాయపడింది.బాధిత బాలికల కుటుంబాలకు పోలీసులు అండగా ఉండాల్సిందని, అయితే అలా జరగలేదని ధర్మాసనం పేర్కొంది. పోలీసులు ముందుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సి ఉంటుందని, స్కూలు అధికారులు కూడా మౌనంగా ఉండిపోయారని, ఇలాంటి చర్యల వల్ల ప్రజలు ధైర్యం చేసి ముందుకు రాలేరని న్యాయమూర్తులు అన్నారు. పోలీసు, న్యాయ వ్యవస్థపైన ప్రజలు నమ్మకం కోల్పోకూడదని, న్యాయం కోసం ప్రజలు రోడ్లపైకి వస్తే భవిష్యత్తు ఏమవుతుందని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసు దర్యాప్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) బాధిత బాలికలు, వారి కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను రికార్డు చేసి, తీసుకున్న చర్యలను వివరిస్తూ ఆగస్టు 27 లోగా నివేదికను దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది.

# కశ్మీరు ప్రజలతో నాది రక్త బంధం: రాహుల్ గాంధీ

రాజకీయ ప్రకటన కాదని కూడా ఆయన వ్యాఖ్యానించారు. జమ్మూ కశ్మీరుతో తనకు రక్త సంబంధం ఉందంటూ రాహుల్ వ్యాఖ్యానించడం ఇది మొదటిసారి కాదు. 2012 అక్టోబర్‌లో కార్గిల్ నుంచి కశ్మీరు లోయకు సొరంగ మార్గానికి శంకుస్థాపన జరిగిన సందర్భంగా రాహుల్ ప్రసంగిస్తూ తాను కశ్మీరీనని, జమ్మూ కశ్మీరు ప్రజలతో తనకు జీవితాంతం అనుబంధం ఉంటుందని అన్నారు.జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికలకు ముందుగానే భావసారూప్యంగల పార్టీలతో ఎన్నికల పొత్తు పెట్టుకోవడానికి తాము సిద్ధమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వెల్లడించారు. రాహుల్ గాంధీతో కలసి శ్రీనగర్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతూ ఎన్నికల సన్నద్ధత, పొత్తులపై పార్టీ కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలను తెలుసుకోవడానికి తాము ఇక్కడకు వచ్చామని తెలిపారు. ఎన్నికల పొత్తు పట్ల రాహుల్ గాంధీ ఆసక్తిగా ఉన్నారని ఆయన చెప్పారు. ఇతర పార్టీలతో కలసి ఎన్నికలను సమైక్యంగా ఎదుర్కోవాలని రాహుల్ భావిస్తున్నారని, ఇలా చేయడం ద్వారా లోక్‌సభలో విజయం సాధించామని ఆయన గుర్తు చేశారు. సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి రాకుండా ఒక నియంతను ఇండియా కూటమి కట్టడి చేయగలిగిందని, ఇదే ఇండియా కూటమి సాధించిన అతి గొప్ప విజయమని ఖర్గే అన్నారు.జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల పొత్తు కుదుర్చుకునే ప్రయత్నంలో భాగంగా మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ గురువారం శ్రీనగర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సి) అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా, ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లాతో సమావేశమయ్యారు. పార్టీ కార్యకర్తలతో సమావేశం ముగిసిన వెంటనే ఖర్గే, రాహుల్ నేరుగా ఫరూఖ్ అబ్దుల్లా నివాసానికి చేరుకున్నారు. ఎన్నికల పొత్తు కుదుర్చుకునే సాధ్యాసాధ్యాలపై ఇరు పార్టీల నాయకులు సంప్రదింపులు జరుపుతున్నారని కాంగ్రెస్ నాయకుడు ఒకరు తెలిపారు.

# మాట తప్పిందెవరు..రాజీనామా చేయాల్సిందేవరు?

యాదాద్రి: రుణమాఫీ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రుణమాఫీ పేరుతో రైతులనే కాదు.. దేవుళ్లను కూడా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి చెప్పారు. మంత్రులేమో తలో మాటా మాట్లాడుతున్నారని అన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని గురువారం దర్శనం చేసుకున్న అనంతరం పార్టీ నాయకులతో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇంకా 17 లక్షల మందికి మాఫీ చేయాల్సి ఉందని మంత్రి ఉత్తమ్ అన్నారన్నారు. రుణమాఫీ పూర్తికాలేదని పొంగులేటి అంటున్నారని చెప్పారు. రుణమాఫీకి మరో ₹12 వేల కోట్లు ఇంకా ఇవ్వాలని అంటున్నారని వెల్లడించారు.

రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేయాలని మంత్రి తుమ్మల చెప్పారు. ఇప్పటివరకు 22 లక్షల మందికి రూ.17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశామన్నారు. తుమ్మల లెక్కల ప్రకారం 42 లక్షల మంది రైతులకుగాను 22 లక్షల మందికే మాఫీ అయ్యింది. అంటే ఇప్పటివరకు 45శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. ఇంకా 54 శాతం మంది రైతులకు మాఫీ డబ్బు బ్యాంకుల్లో జమచేయాలి. మరి మంత్రుల లెక్కల ప్రకారం రాజీనామా ఎవరు చేయాలి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి నీతి, నిజాయితీ ఉంటే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఏ దేవుళ్లపై ఒట్లు పెట్టారో ఆ దేవుళ్ల వద్దకు వెళ్లి రేవంత్ రెడ్డి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని హరీశ్‌రావు అన్నారు. తాను తెలంగాణ కోసం మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని చెప్పారు. పాలకుడు పాపం చేస్తే ప్రజలకు అరిష్టం అని బ్రాహ్మణ ఉత్తములు చెప్పారు. అందుకే ప్రజలకు అరిష్టం కలుగకుండా పాపం చేసిన సీఎంను క్షమించాలని మొక్కుకున్నా. ప్రజలను రక్షించాలని యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని వేడుకున్నాని చెప్పారు. రైతులందరికి రుణమాఫీ, పంటల బోనస్ ఇచ్చేంత వరకూ పోరాడే శక్తిని ఇవ్వాలని వేడుకున్నానన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత... ఎయిమ్స్‌కు తరలింపు

**-జైలు డాక్టర్ల సూచన మేరకు ఆసుపత్రికి తరలింపు**

**-ఆసుపత్రిలో కవితకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు**

**-వైరల్ ఫీవర్, గైనిక్ సమస్యలతో బాధపడుతున్నట్లు వెల్లడి**



ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అస్వస్థతకు గురయ్యారు. జైలు డాక్టర్ల సూచనల మేరకు అధికారులు ఆమెను దేశ రాజధానిలోని ఎయిమ్స్‌కు తరలించారు. ఆసుపత్రిలో ఆమెకు పరీక్షలు నిర్వహించారు. కవిత వైరల్ ఫీవర్, గైనిక్ సమస్యలతో బాధపడుతున్నట్లు డాక్టర్లు తెలిపారు. అంతకుముందు, జులై 16న కవిత జైల్లోనే అస్వస్థతకు గురయ్యారు. అప్పుడు ఆమెకు జ్వరం రావడంతో పశ్చిమ ఢిల్లీలోని హరి నగర్‌లో గల దీనదయాళ్ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం ఆమెను తిరిగి జైలుకు తీసుకువెళ్లారు. ఇప్పుడు ఆమెకు ఎయిమ్స్‌లో చికిత్స అందిస్తున్నారు.కవిత గత ఐదు నెలలకు పైగా తీహార్ జైల్లో ఉంటున్నారు. ఇటీవల ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. ఆలోగా ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో 23వ తేదీలోగా రిజాయిండర్ దాఖలు చేయాలని కవిత తరఫు న్యాయవాదులను ఆదేశించింది.ఢిల్లీ మద్యం స్కామ్‌లో భాగంగా తిహార్ జైల్లో ఉన్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మరోసారి అస్వస్థతకు గురికావడంతో ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కవిత వైరల్ ఫీవర్‌తో పాటు గైనిక్ సమస్యలతో బాధపడుతున్నట్టు సమాచారం. ఆమె వైద్య పరీక్షలు నిర్వహించారు. గత జులైలో ఆమెకు జ్వరం, గొంతునొప్పి రావడంతో జైలు నుంచి దీనదయార్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెప్పడంతో మళ్లీ జైలుకు తరలించారు. ఆమె మరోసారి అస్వస్థతకు గురికావడంతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు గురువారం ఢిల్లీ వెళ్లనున్నట్టు సమాచారం. ఢిల్లీ మద్యం స్కామ్‌లో విచారణను అగస్టు 28కి వాయిదా వేసిన విషయం తెలిసిందే. గతంలో కవితను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో వర్చువల్‌గా విచారించిన విషయం తెలిసిందే.

## మహారాష్ట్రలో మరో దారుణం.. చెరకు తోటలో 10 ఏళ్ల బాలిక మృతదేహం



ముంబై: ఇంట్లో నుంచి వెళ్లి కనిపించకుండా పోయిన ఒక 10 సంవత్సరాల బాలిక మృతదేహం చెరకు తోటలో లభించింది. మహారాష్ట్రలోని కొల్హాపూర్ జిల్లాలో గురువారం ఉదయం ఈ ఘటన జరిగింది. బాలికపై అత్యాచారం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. కర్వీర్ తాలూకాలోని షియే గ్రామంలో నివసిస్తున్న ఆ బాలిక తల్లిదండ్రులు షిరోలి ఎండిసి ప్రాంతంలోని ఒక పరిశ్రమలో పనిచేస్తున్నారు. బీహార్ నుంచి వలస వచ్చిన ఈ కుటుంబం షియే గ్రామంలో నివస్తింది. బుధవారం సాయంత్రం మొబైల్ ఫోన్‌ను ఎక్కువగా వాడుతున్నందుకు సమీపం బంధువు ఒకరు మందలించడంతో ఆ బాలిక ఇంట్లో నుంచి అలిగి బయటకు వెళ్లిపోయింది.ఎంతకూ తిరిగి రాకపోవడంతో ఆ బాలిక తల్లిదండ్రులు గాలింపు చేపట్టి రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం తన ఇంటికి 800 మీటర్ల దూరంలోని ఒక చెరకు తోటలో ఆ బాలిక మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. హత్య చేచడానికి ముందు ఆ బాలికపై అత్యాచారం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. పోస్టు మార్టం నివేదిక వచ్చాక వాస్తవాలు తెలుస్తాయని వారు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా ఈ ఘటనపై స్పందించారు. నిందితులను వదిలిపెట్టేది లేదని, కఠినంగా శిక్షిస్తామని ఆయన తెలిపారు.

## అల్ ఖైదా ఉగ్ర గ్రూపుపై దాడి.. 3 రాష్ట్రాలలో 14 మంది అరెస్టు



న్యూఢిల్లీ: నిషిద్ధ ఉగ్రవాద సంస్థ అల్ ఖైదాకు చెందిన ఒక గ్రూపును ఛేదించి జార□ండ్, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్ నుంచి 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు ప్రకటించారు. నిఘా వర్గాల నుంచి సమాచారం అందుకున్న ఢిల్లీ పోలీసులు మూడు రాష్ట్రాల పోలీసులతో కలిసి సంయుక్త ఆపరేషన్ నిర్వహించినట్లు గురువారం అధికారులు వెల్లడించారు. జార□ండ్‌లోని రాంచికి చెందిన డాక్టర్ ఇస్తియాఖ్ ఈ గ్రూపునకు నాయకుడిగా వ్యవహరిస్తున్నట్లు వారు చెప్పారు. ఖిలాఫత్‌ను ఇస్లాం రాజ్యం)ను ప్రకటించి దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించాలని ఈ గ్రూపు కుట్ర పన్నుతోందని ఢిల్లీ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఉగ్రవాద గ్రూపు సభ్యులు ఆయుధాలతోసహా అన్ని రకాల ఉగ్రవాద కార్యకలాపాల నిర్వహణలో శిక్షణ పొందారని వారు తెలిపారు. ఆయుధాల శిక్షణ పొందుతున్న ఆరుగురు వ్యక్తులను రాజస్థాన్‌లోని భివండిలో అరెస్టు చేయగా మిగిలిన 8 మందిని జార□ండ్, ఉత్తర్ ప్రదేశ్‌లో అరెస్టు చేసినట్లు వారు చెప్పారు. ప్రస్తుతం వారిని ప్రశ్నిస్తున్నామని, ఆయుధాలు, మందుగుండు, పత్రాల స్వాధీనం కోసం దాడులు నిర్వహించామని అధికారులు తెలిపారు.

## రైతుల డిమాండ్ల పరిష్కారానికి త్వరలో కమిటీ: సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ: రైతుల డిమాండ్లను సామరస్యపూర్వకంగా పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు బహుళ సభ్యులతో కూడిన కమిటీని త్వరలోనే ఏర్పాటు చేస్తామని సుప్రీంకోర్టు గురువారం ప్రకటించింది. కేసు తదుపరి విచారణను సెప్టెంబర్ 2వ తేదీకి వాయిదా వేసిన జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం రైతులకు సంబంధించిన అంశాలను కమిటీకి అందచేయవలసిందిగా పంజాబ్, హర్యానా ప్రభుత్వాలను ఆదేశించింది. ఆగస్టు 12న సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాల మేరకు శంభూ సరిహద్దు వద్ద ందోళన చేస్తున్న రైతులతో తాము చర్చలు జరిపామని, అడ్డగించిన హైవేను పాక్షికంగా తెరవడానికి రైతులు అంగీకరించారని పంజాబ్ ప్రభుత్వం ధర్మాసనానికి తెలిపింది.

రైతులతో చర్చలు కొనసాగించవలసిందిగా పంజాబ్, హర్యానా ప్రభుత్వాలకు సూచించిన ధర్మాసనం హైవే పైనుంచి ట్రాక్టర్లు, ట్రాలీలను తొలగించడానికి రైతులకు నచ్చచెప్పాలని కోరింది. ఫిబ్రవరి 13 నుంచి రైతులు మకాంవేసి ఆందోళన చేస్తున్న అంబాలా సమీపంలోని శంభూ సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను వారం రోజుల్లోగా తొలగించాలని ఆదేశిస్తూ పంజాబ్, హర్యానా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ హర్యానా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది.

## షేక్ హసీనా పాస్ పోర్టు రద్దు

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ లోని తాత్కాలిక ప్రభుత్వం మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు మాజీ ఎంపీల దౌత్య పాస్ పోర్టులను రద్దు చేసింది. ఈ విషయాన్ని బంగ్లా హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది.ఈ దౌత్య పాస్ పోర్టులు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలకు వీసా లేకుండా ప్రయాణించొచ్చు.బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చెలరేగిన హింసాత్మక ఘటనలకు జడిసి షేఖ్ హసీనా ఆగస్టు 5 నుంచి భారత్ లో ఆశ్రయం పొందుతున్నారు. ఇప్పుడు బంగ్లాదేశ్ లో యూనుస్ సారథ్యంలో తాత్కాలిక పాలన కొనసాగుతున్నది.బంగ్లాదేశ్ లో ఇప్పుడున్న ప్రభుత్వమే దౌత్య పాస్ పోర్టులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

హసీనాను అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్ పి) భారత్ ను డిమాండ్ చేసిందన్నది తెలిసిన విషయమే. హసీనా పై ఉన్న అభియోగాలపై విచారణ జరిపేందుకు ఆమెను తమకు అప్పగించాలని బిఎన్ పి సెక్రటరీ జనరల్ ఫఖ్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ డిమాండ్ చేశారు. "భారత్ లో ఆమెకు ఆశ్రయం కల్పించడం విచారకరం. అక్కడి నుంచి ఆమె బంగ్లాదేశ్ విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఇండియా ఆమెను బంగ్లాదేశ్ కు న్యాయబద్ధంగా అప్పగించాలి. పలు అభియోగాల్లో ఆమెను విచారించాలని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది" అని ఆలంగిర్ పేర్కొన్నారు. నిరసనల్లో మరణించిన అనేక మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఆ మరణాలపై హసీనా, ఆమె అనుచరులు 30 మందికి పైగా ఉన్నవారిపై కేసులు నమోదయ్యాయి.

## తిరుమల (శ్రీవారి సేవ) నాదనీరాజనం కార్యక్రమంలో పాల్గొన్న శంకర్‌పల్లి ఆడపడుచులు



**శంకర్‌పల్లి: ఆగస్టు 22: (డైలీ రిపోర్ట్):** తిరుమల తిరుపతి (శ్రీవారి సేవ) నాద నీరాజనం కార్యక్రమంలో గురువారం శంకర్‌పల్లి ఆడపడుచులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రెండవ రోజు శ్రీవారి సేవలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పాల్గొన్న వారిలో అంజమ్మ, భాగ్యలక్ష్మి, కవిత, లలిత, లావణ్య, నళినీ దేవి, రాజేశ్వరి, శ్రీదేవి, స్వర్ణలత, శ్వేత, అనురాధ, ప్రేమలత, మీన, రాజశ్రీ ఉన్నారు.

# అడ్డగోలు ఆంక్షలు అర్థం లేని షరతులు

### -ఎమ్మెల్యే చింతా ప్రభాకర్





**సంగారెడ్డి ఆగస్టు 22 డైలీ రిపోర్ట్:** రైతుల నడ్డి విరిచి, మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతు రుణాన్ని మాఫీ చేయాలని సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులను నట్టేట ముంచే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. తూతూ మంత్రంగా రైతు రుణమాఫీ చేసి పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేసినట్లు చెబుతున్నారు. రైతు రుణమాఫీ పై మంత్రులకే క్లారిటీ లేదు. ఒక మంత్రి ఒకలాగా, ఇంకో మంత్రి ఇంకొలగా పూటకో మాట రోజుకో తీరు. అడ్డగోలు ఆంక్షలు అర్థం లేని షరతులతో రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందన్నారు. అర్హులైన రైతుల్లో పావు శాతం మంది రైతులకు కూడా మాఫీ కాలేదన్నారు. రుణమాఫీ చేస్తానని దేవులపై ఓట్లు వేసి అమలు చేయకుండా రేవంత్ రెడ్డి దైవ ద్రోహానికి పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇచ్చిన హామీల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన అలవికాని హామీలను నెరవేర్చాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజల వెంట ఉండి పోరాటం చేస్తాం. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, పట్నం మాణిక్యం, హకీం, మందుల వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసిలు మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి, పాండు, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, రషీద్, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, మ్యాకం విటల్, ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, కార్యదర్శులు నర్సింలు, వీరేశం, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## సి. కోనాపూర్ బస్సు సమస్యను పరిష్కరించాలి

### -విద్యార్థుల కోసం అదనపు బస్సు కేటాయించాలి



**సంగారెడ్డి, ఆగస్టు 22 (డైలీ రిపోర్ట్):**ప్రజాశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులకు అనుకూలమైన సమయంలో బస్సు కేటాయించకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. 60 మంది ఎక్కాల్సిన బస్సులో 140 మంది ఎక్కి ప్రయాణిస్తున్న పరిస్థితి ఉంది. దీనివల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది పడతా ఉన్నారు. అందుకోసం ప్రత్యేకంగా విద్యార్థుల కోసమే గతంలో గంగారం వరకి గతంలో ప్రత్యేక బస్సు ఉండేది. కానీ ఇప్పుడు తొలగించడం- యధావిధిగా విద్యార్థుల కోసం ప్రత్యేకమైన బస్సు కేటాయించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పలువురు పిడిఎస్యు నాయకులు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సంగారెడ్డి డిఎం ఉపేందర్ కు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు వినతి పత్రం అందజేశారు.

## కాశీపూర్ కేజీబీవీ పాఠశాలను

# ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్





విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

### -విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ఆగస్టు 22 డైలీ రిపోర్ట్:** కంది మండలం, కాశీపూర్ లోని కస్తూర్బా గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు టీచర్లు పాఠాలు ఎలా బోధిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోధన లో నూతన పద్ధతుల అవలంబించాలని ,బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు బోధిస్తే విద్యార్థులు సులువుగా అర్థం చేసుకుంటారని, బోధన ఉపకరణాలను బోధనలో ఉపయోగించడం వల్ల విద్యార్థి తను చదువుకున్న అంశాన్ని దీర్ఘకాలం పాటు జ్ఞాపకం ఉంచుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోధించిన పాఠ్యాంశాలలోని విషయాలను విద్యార్థులను అడిగి వారి మేధాశక్తిని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్టాక్ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతిగదులను పరిశీలించారు. డిజిటల్ బోధన వల్ల విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ విషయాలు విద్యార్థులు నేర్చుకుంటారన్నారు. దృశ్యశ్రవణ పద్ధతిలో ఉపాధ్యాయులకు సులువుగా బోధించే వీలు కలుగుతుందన్నారు. పాఠశాల పరిసరాలు



కలెక్టర్ కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేస్తున్న దృశ్యాలు

పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టడంతో పాటు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి తగిన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల గురించి జిల్లా ప్రజలను అప్రమత్తం చేయండి

### -సైబర్ నేరాలను అరికట్టడానికి అవగాహన ఒక్కటే మార్గం

### -సైబర్ బాధితులు మోసపోయిన డబ్బును బాధితులకు అందే విధంగా చూడండి

### -ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి ఆగస్టు 22 డైలీ రిపోర్ట్:** సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలని, తప్పుడు మార్గాలను ఎంచుకొని, వివిధ రకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాన ఒక్కటే మార్గం అని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రజలకు సూచించారు. వాట్స్ అప్, ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాల ద్వారా వచ్చే అనుమానిత లింక్ లను, ఎపికే ఫైల్స్ ఓపెన్ చేయరాదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు. మీ కుమారుడు, కూతురు అరెస్టై మా కస్టడీలో ఉన్నారని, కేసు లేకుండా







వదిలెయ్యాలంటే డబ్బు పంపండి అని సిబిఐ, ముంబై పోలీస్, కస్టమ్స్, ఈడి అధికారులమంటూ వచ్చే కాల్స్ కు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఏ పోలీస్ కానీ, మరే ఇతర దర్యాప్తు సంస్థలు గాని డబ్బు అడగవని అన్నారు. ఒకవేళ సైబర్ మోసానికి గురి అయితే 1930 కి కాల్ చేసి గాని లేదా www.cyber-crime.gov.inలో సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలన్నారు. సైబర్ బాధితులు కోల్పోయిన, హోల్డ్ చేయబడిన డబ్బును త్వరగా బాధితుల ఖాతాలోకి చేరేవిధంగా కృషి చేయాలని, అందుకు సంభందించిన అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలఅని అన్నారు. రీఫండ్ విషయంలో ఎలాంటి సమస్యలున్న అట్టి సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. వాట్స్ అప్ గ్రూప్ లలో అనవసర ఫార్వార్డ్ మెసేజ్ లు, అనవసర లింక్స్ పెడితే గ్రూప్ అడ్మిన్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మహిళల స్వయం ఉపాధికి కార్పొరేట్ కంపెనీలు చేయుట అందించాలి

### -అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి ఆగస్టు 22 డైలీ రిపోర్ట్:** మహిళా సంక్షేమం కోసం స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆర్థిక సహాయం అందించడం గర్వించదగ్గ విషయం సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ప్రిన్స్ పైప్స్ సత్వా కన్సల్టెన్సీ వారి సహకారంతో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం పదిమంది మహిళలకు వారి యొక్క జీవనోపాధి పెంపొందించుట కోసం 15వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. దీని ద్వారా వారు స్వయం ఉపాధి చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని జిల్లా అడిషనల్ కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా ప్రిన్స్ పైప్స్ సి.ఎఫ్.ఓ.ఆనంద్ గుప్తా మాట్లాడుతూ మహితా సంస్థ సదాశివపేట మండలంలో చాలా మంచి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది దానిని మహిళలు ఆడపిల్లలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టెన్త్ క్లాస్ చదువుతున్నటువంటి పేద అమ్మాయిలకు పదివేల రూపాయలు స్కాలర్షిప్ మహిత సంస్థ ద్వారా ఇవ్వడం జరిగింది, తద్వారా వారు ఉన్నత విద్య కొనసాగిస్తారని తెలపడం జరిగింది. అదేవిధంగా సదాశివపేట మండలంలోని ఏడు గ్రామాలకు సంబంధించిన పిల్లలకు ఎడ్యుకేషన్ కిట్స్ అనగా బ్యాగ్స్ , బుక్స్ పేన్స్, స్కెచ్ పెన్స్ వంటి మెటీరియల్ ఇవ్వడం చాలా సంతోషమని డిఇఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మహితా సంస్థ డైరెక్టర్ రమేష్




మాట్లాడుతూ మహిళల, పిల్లల పట్ల మేము అనేక కార్యక్రమాలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఇంకా చాలా కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు మహిళల గురించి పిల్లల గురించి చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ నుండి దివ్య జ్యోతి మాట్లాడుతూ బోర్వెల్ రీఛార్జ్ పైన మహిళలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సిడిపిఓ ప్రియాంక, ప్రిన్స్ పైప్స్ హెడ్ రాజశేఖర్, సత్వ కన్సల్టెన్సీ నుండి కావ్య, గరిమ, మహిత సంస్థ నుండి బాలచందర్ రవికుమార్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లుపై కొనసాగుతున్న పార్లమెంట్ ప్యానెల్ తొలి సమావేశం

న్యూఢిల్లీ: వక్ఫ్ (సవరణ) బిల్లుపై పార్లమెంటు సంయుక్త కమిటీ గురువారం మొదటిసారి సమావేశమైంది, మైనారిటీ వ్యవహారాలు , న్యాయ మంత్రిత్వ శాఖల అధికారులు ముసాయిదా చట్టంలో ప్రతిపాదించిన వివిధ సవరణల గురించి వారికి వివరిస్తున్నారు. ప్రస్తుతం సమావేశం కొనసాగుతున్నది.బిజెపి సభ్యుడు జగదాంబికా పాల్ నేతృత్వంలోని 31 మంది సభ్యుల కమిటీ, వివాదాస్పద బిల్లును పరిశీలించడానికి లోక్‌సభ బాధ్యతలు చేపట్టింది, దీనికి ప్రతిపక్ష పార్టీలు , ముస్లిం సంస్థల నుండి నిరసనలు వెల్లువెత్తాయి.మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు కమిటీకి "బిల్లుపై ప్రతిపాదించిన సవరణల" గురించి వివరిస్తారని లోక్‌సభ సెక్రటేరియట్ తెలిపింది."మేము మొత్తం 44 సవరణలను చర్చించి, వచ్చే సెషన్ నాటికి మంచి,సమగ్రమైన బిల్లును తీసుకువస్తాము" అని జగదాంబికా పాల్ తెలిపారు. వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వివిధ ముస్లిం సంఘాలను తమ అభిప్రాయాలను వినేందుకు కమిటీ పిలుస్తుందని పాల్ చెప్పారు.ఒక ఆస్తిని వక్ఫ్ దిగా వర్గీకరించాలా లేక ప్రభుత్వ భూమిగా వర్గీకరించాలో నిర్ణయించడంలో జిల్లా కలెక్టర్‌ను ప్రాథమిక అధికారిగా నియమించాలనే ప్రతిపాదన ఈ బిల్లులోని వివాదాస్పద నిబంధన.ఈ బిల్లును ఆగస్టు 8న లోక్‌సభలో ప్రవేశపెట్టారు, తీవ్ర చర్చ తర్వాత పార్లమెంటు సంయుక్త కమిటీకి పంపించారు, ప్రతిపాదిత చట్టం ద్వారా మసీదుల కానీ ప్రతిపక్షాలు దీనిని ముస్లింలు, రాజ్యాంగంపై దాడి అంటూ లక్ష్యం చేసుకున్నాయి

# అప్పాతో చెర్రీ.. వ్వాటే బర్త్ డే ట్రీట్



అప్పాతో చెర్రీ.. వ్వాటే బర్త్ డే ట్రీట్ ఇద్దరూ టింగురంగళ్లలా అలా పంచె కట్టులో కనిపిస్తుంటే ట్రెడిషన్ ఉట్టి పడుతోంది. %దీఎ: ౧బజుఝునెఅ ణవంని ఎ 22~ాబస్త్ర 2024 10:50౹ావీ% అవును.. అప్పాకు బర్త్ డే శుభాకాంక్షలు చెబుతూ చెర్రీ ఇచ్చిన ట్రీట్ మామూలుగా లేదు. నేడు మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా అభిమానులు సేవాకార్యక్రమాల్లో నిమగ్నమై ఉంటే, చరణ్ ఇలాంటి స్పెషల్ ఫోటోషూట్లతో గడిపాడు. ఇదిగో అప్పా చిరంజీవితో చరణ్ స్పెషల్ ఫోటోగ్రాఫ్.. ప్రస్తుతం ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. %ూణఎజు=ుxూజువీజుచీ% ఇద్దరూ టింగురంగళ్లలా అలా పంచె కట్టులో కనిపిస్తుంటే ట్రెడిషన్ ఉట్టి పడుతోంది. జెరీ అంచు సిల్కు పంచె ఆ పైన తళతళా మెరిసే సిల్కు చొక్కాల్లో ఎంతో స్టైలిష్ గా కనిపిస్తున్నారు.

తెలుగింటి సంస్కృతి సాంప్రదాయాన్ని నిలబెట్టడానికి పాపాతో కలిసి చరణ్ ప్లానింగు బాగానే ఉంది కానీ.. ఇలా తీరుగ్గా రెడీ అవ్వడానికి ఎంత టైమ్ తీసుకున్నారో తండ్రి కొడుకులు. కానీ ఈ లుక్ చూశాక మెగా ఫ్యాన్స్ ఫుల్ గా ఛీరప్ చేస్తున్నారు.

- ఏడాది తర్వాత అక్కడ కళకళ ఎంపిక చేసిన లుక్ కి తగ్గట్టే చిరు-చరణ్ బ్లాక్ కలర్ కళ్లద్దాలు పెట్టుకుని, గోల్డ్ కలర్ వాచీలు ధరించి సోగ్గా కనిపించారు. ఈ యూనిక్ ఫోటోగ్రాఫ్ ని సోసల్ మీడియాలో షేర్ చేసిన రామ్ చరణ్ %--%హ్యాపీయెస్ట్ బర్త్ డే అప్పా!%--% అని వ్యాఖ్యను జోడించాడు. నాన్న గారు అని ప్రతిసారీ పిలిచే రామ్ చరణ్ ఇప్పుడు అప్పా అని కొత్తగా పిలిచారు చిరును. ఇది చాలా ప్రత్యేకమైన సౌండింగ్ తో అభిమానుల గుండెల్లో మోగుతోంది. ఈ పిలుపు చాలా స్పెషల్ గా ఉందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు.

ఇక చరణ్ - చిరు కలిసి నటించే సినిమా ఎప్పుడు? అన్నది ఇప్పటికైతే సస్పెన్స్. బ్రూస్ లీ, ఆచార్య తర్వాత ఇప్పట్లో అలాంటి ప్లానింగ్ ఏదీ కనిపించడం లేదు. ప్రస్తుతం రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ తో బిజీగా ఉంటే, చిరంజీవి విశ్వంభర చిత్రంతో బిజీగా ఉన్నారు. ఇవి రెండూ భారీ పాన్ ఇండియా సినిమాలు. గేమ్ ఛేంజర్ ఈ ఏడాదిలో విడుదల కానుండగా, విశ్వంభర సంక్రాంతి కానుకగా విడుదలవుతుంది.

# రాజమౌళి ప్రాజెక్ట్ కంటే ముందు..



రాజమౌళి ప్రాజెక్ట్ కంటే ముందు.. మహేష్ చివరి ఫైట్ సంక్రాంతికి మహేష్ బాబు లిలిగుంటూరు కారంలిలి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే %దీఎ: ౧బజుఝునెఅ ణవంని ఎ 22~ాబస్త్ర 2024 9:00౹ావీ% సంక్రాంతికి మహేష్ బాబు లిలిగుంటూరు కారంలిలి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద సరైన సక్సెస్‌ను అందుకోలేకపోయింది. ఇక మహేష్ నెక్ట్స్ రాజమౌళి సినిమా కోసం సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తప్పకుండా సినిమా హాలీవుడ్ రేంజ్‌లో ఉంటుంది అని ఇప్పటికే కొన్ని గాసిప్స్ ద్వారా క్లారిటీ వచ్చేసింది. %ూణఎజు=-౧xూజువీజుచీ% ఆఫ్రికా అడవుల నేపథ్యంలో ఉండబోయే ఆ సినిమాలో మహేష్ పవర్ఫుల్ హీరోగా కనిపిస్తాడట. ఇక సినిమా ఎప్పుడు మొదలవుతుందో కానీ తెరపైకి వచ్చేసరికి మూడేళ్ల సమయం పడుతుంది అని చెప్పవచ్చు. అసలే వెయ్యి కోట్లకు పైగా బడ్జెట్ అంటున్నారు. రాజమౌళి సాధారణంగా 200 కోట్లు, 300 కోట్లు బడ్జెట్ అంటేనే రెండేళ్ల సమయం తీసుకుంటాడు. ఇక లెక్క వెయ్యి కోట్లు దాటుతోంది అంటే నాలుగేళ్ల సమయం పట్టినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.

%ూశ్రీంశీ =ము౹% - జక్కన్న హీరోయిన్ అందం చూశారా..! ఇక ఆ సినిమా కోసం మహేష్ గట్టిగానే ప్రిపేర్ అవుతున్నాడు. ఫిట్‌నెస్ విషయంలో కూడా చాలా మార్పులు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే ఆ ప్రాజెక్ట్ కంటే ముందు మహేష్ బాక్సాఫీస్ వద్ద ఒక బలమైన పోటీని ఎదుర్కోబోతున్నాడు. డిస్నీ వరల్డ్ నిర్మించిన హాలీవుడ్ మూవీ ముఫాసా: ది లయన్ కింగ్‌లి అనే సినిమాలో మహేష్ తన వాయిస్‌ను వినిపించబోతున్న విషయం తెలిసిందే. ముఫాసా పాత్రకు మహేష్ వర్క్ చేస్తూ ఉండడంతో ఇండియా మొత్తం కూడా ఈ విషయం హాట్ టాపిక్‌గా మారిపోయింది. మరోవైపు బాలీవుడ్‌లో హిందీ భాషలో షారుక్ ఖాన్‌తో పాటు ఆయన ఇద్దరు కుమారులు కూడా ఈ సినిమాలోని పాత్రలకు వారి వాయిస్‌ను అందించబోతున్నారు.

# పుష్పరాజ్ న్యూ లుక్.. ఇది అసలు మ్యాటర్



ఇటీవల 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హాజరైన బన్నీ, పుష్ప లుక్ తో కాకుండా కొత్త గడ్డం లుక్ తో దర్శనమిచ్చాడు. %ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన స్టైల్, లుక్‌లతో ఎప్పటికప్పుడు ట్రెండ్స్ సృష్టిస్తునే ఉంటాడు. 'పుష్ప' సినిమాలోని ఆయన గడ్డం లుక్ ఎంతగా పాపులర్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలాంటి గడ్డం లుక్‌తో అలవాటు పడ్డ ఫ్యాన్స్ ఇప్పుడు అల్లు అర్జున్ గడ్డం ట్రిమ్ చేసేయడంతో ఆశ్చర్యపోతున్నారు. 'పుష్ప 2' షూటింగ్ లో ఉన్నప్పటికీ సడెన్‌గా గడ్డం తీసేయడంతో సినీ అభిమానుల్లో అనేక ప్రశ్నలు, గాసిప్‌లు మొదలయ్యాయి. పుష్ప 2 షూటింగ్ కు బ్రేక్ పడిందని, అందుకే అల్లు అర్జున్ తన గడ్డాన్ని ట్రిమ్ చేశారని టాక్ వచ్చింది. షూటింగ్ ప్రారంభమైన తర్వాత మళ్ళీ గడ్డం పెంచేస్తాడని బన్నీ క్యాంప్ నుండి వచ్చిన మరొక సమాచారం. అయితే, అనుకున్న ప్లాన్ కన్నా ముందుగానే షూటింగ్ ప్రారంభం కావడంతో అనుకోని కంటిన్యూటీ సమస్య వచ్చి పడింది. హీరో గడ్డం కట్ చేయడం వల్ల ఇప్పుడు సినిమా క్లైమాక్స్ సీన్లకు అవసరమైన పుష్ప లుక్ తప్పిపోయింది.

సినిమా షూటింగ్స్ లో ఇలాంటి సమస్యలు చాలాసార్లు ఎదురవుతుంటాయి. అయితే ఎప్పుడూ కూడా సినిమా టీమ్ కృత్రిమ గడ్డాలు, మీసాలు, విగ్స్ తో సమస్యలు పరిష్కరిస్తూ ఉంటారు. అయితే అవి సహజంగా కనిపించడానికి కష్టమవుతుందనే సంగతి తెలిసిందే. ఈ సారి పుష్ప టీమ్ గడ్డం కంటిన్యూటీ కోసం ప్రత్యేకంగా ఒక నిపుణుడ్ని ముంబై నుంచి పిలిపించారని సమాచారం.

ఆ నిపుణుడు బన్నీకి కృత్రిమ గడ్డాన్ని తయారు చేసి అందించినట్లు తెలుస్తోంది. ఈ కృత్రిమ గడ్డం ఖర్చు గట్టిగానే అయ్యిందట. ఇప్పటివరకు ఇండస్ట్రీలో ఎవరు కూడా ఆ స్థాయిలో గడ్డం కోసం ఖర్చు చేయలేదని తెలుస్తోంది. అయితే ఈ గడ్డం పూర్తిగా తాత్కాలికమే. షూటింగ్ ఉన్నప్పుడు మాత్రమే గడ్డం వేసుకుంటారట.

ఇటీవల 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హాజరైన బన్నీ, పుష్ప లుక్ తో కాకుండా కొత్త గడ్డం లుక్ తో దర్శనమిచ్చాడు. ఈ సందర్భంగా అభిమానులు "ఇప్పుడు పుష్ప సీక్వెల్ క్లైమాక్స్ లో ఈ గడ్డంతోనే నటిస్తున్నారా? లేదంటే కథలో భాగంగా పుష్పరాజ్ కొత్తగా కనిపిస్తాడా?" అనే సందేహాలు చాలానే వచ్చాయి.

# ప్రకాష్ రాజును తాతను చేసిన త్రివిక్రమ్



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా 28వ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పూజా హెగ్డే ఒక హీరోయిన్ గా నటిస్తోంది. మరో హీరోయిన్ గా శ్రీలీల నటిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. కానీ అందుకు సంబంధించిన అధికారిక సమాచారం అయితే లేదు. ఇప్పుడు తాజాగా త్రివిక్రమ్ మహేష్ బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాకి సంబంధించిన ఒక ఆసక్తికరమైన వార్త టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అదేమిటంటే సూపర్ స్టార్ మహేష్ బాబు 28వ సినిమాలో ప్రకాష్ రాజు ఒక కీలకపాత్రలో నటిస్తున్నాడని తెలుస్తోంది. అయితే ఇందులో పెద్ద వార్త ఏముంది అనుకుంటున్నారా? ఇక్కడే ఉంది అసలు మ్యాజిక్. అదేమిటంటే త్రివిక్రమ్ సినిమాలో తాత పాత్రను చాలా అందంగా ఎమోషనల్ గా డిజైన్ చేస్తూ ఉంటాడు. గతంలో ఆయన తెరకెక్కించిన అతడు సినిమాలో నాజర్ను ఖలేజా సినిమాలో కోట శ్రీనివాసరావును అజ్ఞాతవాసి అత్తారింటికి దారేది వంటి సినిమాల్లో బొమ్మన్ ఇరానీ అలవైకుంఠపురం సినిమాలో సచిన్ ఖేద్కర్ వంటి వారిని అలాంటి తాత పాత్రలో చూపించి ఆకట్టుకున్నాడు. ఇప్పుడు ప్రకాష్ రాజుని కూడా మహేష్ బాబు తాత పాత్రలో చూపించబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇందులో నిజం ఎంత ఉందో తెలియదు కానీ.. ఈ విషయం గురించి టాలీవుడ్ వర్గాల్లో ఇదే పెద్ద ఎత్తున చర్చ మాత్రం జరుగుతోంది. ఇక ఈ విషయం గురించి టాలీవుడ్ వర్గాల్లో జరుగుతున్న చర్చ ఏమిటంటే.. త్రివిక్రమ్ గతంలో ఎప్పుడో విడుదల సూపర్ హిట్ అయిన సినిమాలను నేటి ట్రెండ్ కి తగ్గట్టుగా మార్చుకుని చిన్న చిన్న మార్పులు చేసి ఎవరికీ అర్థం కాకుండా రిలీజ్ చేస్తారని అంటున్నారు. ఇప్పుడు ఈ విషయంలో కూడా అదే ఫార్ములా ఫాలో అవుతున్నారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎందుకంటే టాలీవుడ్ లో గతంలో తాత మన వల్ల సెంటిమెంట్తో వచ్చి సూపర్ హిట్ అయిన సినిమాలు ఎన్నో ఉన్నాయి అలాంటి సినిమా ఏదైనా రీమేక్ చేస్తున్నారని అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.



## సైడ్ యాంగిల్‌లో డీజే రాధిక

# మత్తెక్కిస్తోంది బాబోయ్

గల్లీ రౌడీ సినిమాల్లో నటించిన సమయంలో నేహా శెట్టిని తెలుగు ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. కానీ సిద్దు జొన్నలగడ్డ జోడీగా డీజే టిల్లు సినిమాలో రాధిక పాత్రలో నటించిన తర్వాత నేహా శెట్టి యొక్క క్రేజ్ అమాంతం పెరిగింది. హీరోయిన్ గా డీజే టిల్లు సినిమా తో మొదటి విజయాన్ని ఈ ముద్దుగుమ్మ దక్కించుకున్న విషయం తెల్సిందే. డీజే టిల్లు తర్వాత వరుసగా సినిమా ఆఫర్లు వస్తాయని అంతా భావించినా కూడా పాపం నేహా శెట్టి కి ఆఫర్లు మాత్రం అంతంత మాత్రంగానే తలుపు తడుతున్నాయి. ఆఫర్లు రాకున్నా కూడా తన యొక్క అందాల విందుతో సోషల్ మీడియాలో ఈ అమ్మడు రెగ్యులర్ గా ట్రెండ్ అవుతూనే ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. సైడ్ యాంగిల్ లో నేహా శెట్టి తన నడుము అందాలను మరియు ఎద ఎత్తులను చూపిస్తూ కవ్విస్తోంది.

ఇంతటి అందం ఈ అమ్మడి సొంతం అయినా కూడా సినిమాల్లో ఆఫర్లు ఎక్కువగా రాక పోవడం విడ్డూరంగా ఉందంటూ అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడి ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇంత అందంగా ఉన్న రాధిక ను డీజే టిల్లు 2 ఎందుకు వద్దు అనుకున్నాడో అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ముందుకు వంగి తన అందాన్ని మరింతగా చూపించే ప్రయత్నం చేసిన నేహా శెట్టి యొక్క అందాల ఆరబోతకు ప్రతి ఒక్కరు ఫిదా అవ్వాల్సిందే.



## ఇంత హాట్‌గా వండి

# వడ్డిస్తే ఎవరైనా తట్టుకోగలరా?

బిగ్ బాస్ తో మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ దివి. ఈ అమ్మడు బిగ్ బాస్ కు ముందు సోషల్ మీడియా లో కానీ.. సినిమాలో కానీ పెద్దగా గుర్తింపు దక్కించుకోలేక పోయింది. ఎప్పుడైతే బిగ్ బాస్ లో ఎంట్రీ ఇచ్చిందో అప్పటి నుండి ఈ అమ్మడు హీరోయిన్ రేంజ్ లో సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. హీరోయిన్ రేంజ్ ఫిజిక్ ఈ అమ్మడిది అనడంలో సందేహం లేదు. హీరోయిన్స్ కు ఏ మాత్రం తక్కువ కాకుండా అందాల విందు చేయడంలో ఈ అమ్మడు ముందు ఉంటుంది. అలాంటి ముద్దుగుమ్మ దివి సోషల్ మీడియాలో రెగ్యులర్ గా షేర్ చేసే హాట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా మరోసారి ఇలా చెఫ్ వేశంలో దివి సందడి చేసింది. బోటమ్ యాంగిల్ లో కెమెరా పెట్టి థైస్ ను చూపిస్తూ దివిని మరింత అందంగా ఈ ఫొటోలో చూపించడం జరిగింది. ఇలా అందాల ఆరబోత చేస్తూ మత్తెక్కించే విధంగా ఉంటే ఏమైనా ఉందా అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇంత హాట్ గా ఉన్న దివి చేసిన ఆ వంట తిన్న అదృష్టవంతులు ఎవరో కదా అంటూ కొందరు సోషల్ మీడియా లో చర్చించుకుంటున్నారు. మొత్తానికి దివి చాలా క్రియేటివ్ గా ఇలాంటి అందాల ఆరబోత ఫొటోలను షేర్ చేస్తూ సోషల్ మీడియాలో తన పాపులారిటీ ఇంకా ఇంకా పెంచుకుంటూ ఉంది. టాలీవుడ్ లో కాకున్నా ముందు ముందు ఇతర భాషల్లో అయినా దివి బిజీ అవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.